ChimataMusic.com

# శివపూజకు చివురించిన సిరి సిరి మువ్వ..

**చిత్రం: స్వర్ణ కమలం (1988)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: సిరివెన్నెల**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

శివపూజకు చివురించిన సిరి సిరి మువ్వ..

శివపూజకు చివురించిన సిరి సిరి మువ్వ..

సిరి సిరి మువ్వ, సిరి సిరి మువ్వ..

మృదుమంజుల పద మంజరి పూచిన పువ్వా..

సిరి సిరి మువ్వ, సిరి సిరి మువ్వ..

యతిరాజుకు జతిస్వరముల పరిమళమివ్వా..

సిరి సిరి మువ్వ, సిరి సిరి మువ్వ..

నటనాంజలితో బ్రతుకును తరించనీవా..

సిరి సిరి మువ్వ, సిరి సిరి మువ్వ!!

పరుగాపక పయనించవె తలపుల నావ..

కెరటాలకు తల వంచితె తరగదు త్రోవ..

ఎదిరించిన సుడిగాలిని జయించినావా..

మది కోరిన మధుసీమలు వరించి రావా!!

పరుగాపక పయనించవె తలపుల నావ..

కెరటాలకు తల వంచితె తరగదు త్రోవ!!

**చరణం 1:**

పడమర పడగలపై మెరిసే తారలకై..

పడమర పడగలపై మెరిసే తారలకై..

రాత్రిని వరించకే సంధ్యా సుందరి!!

తూరుపు వేదికపై, వేకువ నర్తకివై,

తూరుపు వేదికపై, వేకువ నర్తకివై,

ధాత్రిని మురిపించే కాంతులు చిందనీ!!

నీ కదలిక చైతన్యపు శ్రీకారం కానీ..

నీ కదలిక చైతన్యపు శ్రీకారం కానీ..

నిదురించిన హృదయ రవళి ఓంకారం కానీ!!

శివపూజకు చివురించిన సిరి సిరి మువ్వ..

సిరి సిరి మువ్వ, సిరి సిరి మువ్వ..

మృదుమంజుల పద మంజరి పూచిన పువ్వా..

సిరి సిరి మువ్వ, సిరి సిరి మువ్వ..

**చరణం 2:**

తన వేళ్ళే సంకెళ్ళై కదలలేని మొక్కలా.. ఆ ఆ ఆ ఆ ఆ ఆ..

ఆమనికై ఎదురు చూస్తు ఆగిపోకు ఎక్కడా..  ఆ ఆ ఆ ఆ ఆ ఆ..

అవధిలేని అందముంది అవనికి నలు దిక్కులా.. ఆ ఆ ఆ ఆ ఆ ఆ..

ఆనందపు గాలి వాలు నడపనీ నిన్నిలా..  ఆ ఆ ఆ ఆ ఆ ఆ..

ప్రతి రోజొక నవ గీతిక స్వాగతించగా..

వెన్నెల కిన్నెర గానం నీకు తోడుగా!!

పరుగాపక పయనించవె తలపుల నావ..

కెరటాలకు తల వంచితె తరగదు త్రోవ!!

చలిత చరణ జనితం నీ సహజ విలాసం..

జ్వలిత కిరణ కలితం సౌందర్య వికాసం..

నీ అభినయ ఉషోదయం, తిలకించిన రవి నయనం..

నీ అభినయ ఉషోదయం, తిలకించిన రవి నయనం..

గగన సరసి హృదయంలో..

వికసిత శతదళ శోభల సువర్ణ కమలం!!

పరుగాపక పయనించవె తలపుల నావ..

కెరటాలకు తల వంచితె తరగదు త్రోవ..

ఎదిరించిన సుడిగాలిని జయించినావా..

మది కోరిన మధుసీమలు వరించి రావా!!

స్వధర్మే నిధనం శ్రేయః పర ధర్మో భయావహః!!